క్లుప్తంగా

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి


సన్మానిస్తున్న స్థానిక నాయకులు

గంగాధర: మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకం అమర్‌బాబు, కార్యదర్శి పూదరి తిరుపతి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలో అత్యధికంగా ఉన్న మున్నూరుకాపులు రాజకీయ, సామాజికంగా ఎదగటానికి కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. మండలానికి వచ్చిన రాష్ట్ర నాయకులను స్థానిక మున్నూరు కాపులు సన్మానించారు. కార్యక్రమంలో మడ్లపల్లి శ్రీనివాస్, మడ్లపల్లి గంగాధర్, అమిరిశెట్టి భూంరెడ్డి, ఆకుల అంజయ్య, దేశెట్టి శ్రీనివాస్, మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళి


నివాళి అర్పిస్తున్న రమేశ్, నాయకులు

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు నివాళి అర్పించారు. పీడిత పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి, సురవరం మృతి వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో హరీశ్, మహేశ్, మహిపాల్, క్రాంతి కళ్యాణ్, మహబూబ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కల్వల ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం


డీటీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వీణవంక: శంకరపట్నం మండలం కల్వల గ్రామంలోని కల్వల ప్రాజెక్టు పునఃనిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండలంలోని బీజేపీ నాయకులు వీణవంకలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద వీణవంక మండల రైతులకు చెందిన వందల ఎకరాలు సాగు అవుతున్నాయని, కల్వలపై చిన్నచూపు తగదని, గండి పడటంతో వచ్చిన నీరు వచ్చినట్టు దిగువకు వెళ్లిపోతోందని, దీంతో సాగు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. ప్రాజెక్టు పునఃనిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేశ్‌గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహారాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, ముత్యాల రవీందర్, లింగారెడ్డి, మారముల కొంరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దాట్ల వీరస్వామి, దాసారపు రాజు, ఎల్లాగౌడ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నానో యూరియా వినియోగంపై అవగాహన


రైతులతో మాట్లాడుతున్న ఏవో వంశీకృష్ణ

చొప్పదండి: నానో యూరియా వినియోగంపై ఏవో వంశీకృష్ణ మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియాను న్యాప్‌సాక్ స్ప్రేయర్‌తో 15 లీటర్ ట్యాంక్‌కు 50 నుంచి 75 మిల్లీలీటర్లు కలిపి పిచికారీ చేయాలని, ఎకరాకు సరిపోతుందని సూచించారు. పవర్ స్ప్రేయర్‌కి 20 నుండి 25 లీటర్ల ట్యాంకుకు 75 నుంచి 100 ఎంఎల్ నానో యూరియా పిచికారీ చేస్తే ఎకరాకు సరిపోతుందన్నారు. డ్రోన్ ద్వారా స్ప్రే చేస్తే పది లీటర్ల స్ప్రే ట్యాంక్‌కు 25 నుంచి 50 మిల్లీలీటర్లు ఎకరాకు సరిపోతుందని తెలిపారు.

రూ.56,116 విరాళం

శంకరపట్నం: మండలంలోని గుడాటిపల్లె గ్రామం ఆంజనేయస్వామి ఆలయంలో జాలీ నిర్మాణం కోసం విద్యాసాగర్‌రెడ్డి, కందుల రాజన్న రూ.56,116 విరాళం అందించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన ఇద్దరిని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం


చొప్పదండి: కాట్నపల్లిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తదితరులు


చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు


జమ్మికుంటలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది


హుజూరాబాద్‌లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజిద్దామని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుందని, భవిష్యత్ తరాల కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్ఎఫ్‌డీ శాఖ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

చొప్పదండి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో సుమారు 300 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీకి మంజూరైన విగ్రహాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, అంజయ్య, రవీందర్, లలిత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాట్నపల్లిలో శ్రీవేంకటేశ్వర ఆలయ చైర్మన్ గన్ను రాజు ఉచితంగా మట్టి విగ్రహాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఏటా ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రాజును ఎమ్మెల్యే అభినందించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేయగా పట్టణ హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు అందించారు. జోన్ చైర్మన్ రవి, క్లబ్ చైర్మన్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఐదువందల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని, మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, ఈఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణలో భాగస్వాములవ్వాలి


మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి

తిమ్మాపూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ ప్రారంభించారు. విగ్రహాలతోపాటు పూజా సామగ్రిని భక్తులకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు భక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. భక్తులు పర్యావరణ సంరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, నాయిని వెంకట రెడ్డి, వేల్పుల మల్లయ్య, గడ్డి రమేశ్, కరివేముల జనార్దన్‌రెడ్డి, పోతరాజు దేవేందర్, ఎడ్ల అంజి రెడ్డి, కొంద్రరాజు, గాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలి


జమ్మికుంట: పరీక్షలు చేస్తున్న వైద్యులు


వీణవంక మండలం బేతిగల్‌లో..

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మోత్కులగూడెం, దుర్గాకాలనీ, మండలంలోని నగురం, జగ్గయ్యపల్లి, కోరపల్లి గ్రామాల్లో వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 312 మందికి పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం మాట్లాడుతూ... పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, డెంగీ, మలేరియా బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఫర్హానుద్దీన్, కార్తీక్, సంధ్యారాణి, చందన, మహోన్నత పటేల్, హిమబిందు, ఝాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ సదానందం, అరుణ,, కుసుమ కుమారి, దేవందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, టీసీఐసీ కౌన్సిలర్ మహిపాల్, ఏఎన్ఎంలు శ్యామల, రమ, సరళ, మంజుల, రజిత, రమాదేవి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ఆయుష్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నెల 25 నుంచి 30వరకు గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య శిబిరం కొనసాగుతుందని ఆయుష్ డీపీఎం ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాండీస్ బారిన పడకుండా ఆయుర్వేద, హోమియోపతి, యునానీ వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వైద్యులు సంధ్యారాణి, మౌనిక, రాధాకృష్ణ, మోహన్ ఉన్నారు.

జ్వర పీడితులకు పీహెచ్‌సీలో వైద్యం

శంకరపట్నం: జ్వరంతో బాధపడుతున్న 12 మందికి మంగళవారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు చేసి మందులు అందించామని వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. కేశవపట్నంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించామన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



గంగాధర: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యవేక్షణలో మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ జనహిత పాదయాత్ర, మధురానగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షో విజయవంతం కావడం పట్ల మండలంలోని నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహం అందజేశారు. వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఎన్నికలు

చొప్పదండి: పట్టణంలోని శివకేశవ రైతు సంఘం అధ్యక్షుడిగా బొడిగె శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా పిట్టల భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా అమరగొండ బీరయ్య, కోశాధికారిగా అమరగొండ శ్రీనివాస్, సభ్యులుగా పెద్ది రవి, పెద్ది అశాలు, అమరగొండ సురేశ్, గసవేని కుమార్, పిట్టల నర్సయ్య, పొన్నం మల్లేశం నియామకమయ్యారు.

నియామకం

గన్నేరువరం: రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారిగా నియామకమైన మండలంలోని బామండ్ల రవీందర్‌కు మంగళవారం జిల్లా కమిటీ కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు శంకర్, వసంత, సంగీత, మహేందర్, పర్శరాములు, బాబు, అనిత అభినందనలు తెలిపారు. విద్యార్థి సంఘం కార్యకర్తగా, యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడి పదవులు చేపట్టారని, భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

రైతులు ఆందోళన చెందొద్దు

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల రైతులకు ఐదు నెలల్లో 1447 టన్నుల యూరియా సరఫరా చేశామని మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ మంగళవారం తెలిపారు. దాదాపు 4500 మంది రైతులకు యూరియా అందజేశామన్నారు. గతేడాది 1533 టన్నుల యూరియా రైతులకు అందించామని, సెప్టెంబర్ 30 వరకు మరో 80 టన్నుల యూరియా వస్తే ఈ సీజన్‌కు అందించాల్సిన యూరియా టార్గెట్ పూర్తవుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి
- మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచన


ఇల్లందకుంట: మాట్లాడుతున్న సీఐ లక్ష్మీనారాయణ

ఇల్లందకుంట: శాంతియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలని జమ్మికుంట సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఎస్సై క్రాంతికుమార్‌తో కలిసి గణేశ్ మండపాల నిర్వాహకులు, ఉత్సవకమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సీఐ దిశానిర్దేశం చేశారు. నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రిళ్లు ఉండేవారి సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, నిర్వాహకులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి పూర్తి సమాచారం గ్రూప్‌లో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల వద్ద మద్యంసేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

శంకరపట్నం: మండపాల బాధ్యత నిర్వాహకులదేనని హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్ అన్నారు. మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులు, ట్రాన్స్‌కో, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు. ఎస్సై శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: గణేశ్ మంటపాల వద్ద నిర్వాహకులు విద్యుత్, ఇతర జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎస్ఐ నరేశ్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఫైర్ అధికారి పవన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

జమ్మికుంట: వినాయక ఉత్సవాలు నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో వివిధ శాఖల అధికారులు, మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.

పరామర్శ


నివాళి అర్పిస్తున్న బండి సంజయ్, తదితరులు

గన్నేరువరం: మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు పుల్లెల పవన్‌కుమార్ సోదరుడు కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం రాత్రి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్, నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, ముత్యాల జగన్‌రెడ్డి, పుల్లెల రాము, పుల్లెల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు చేసినా నడవలేని దుస్థితి



చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్‌లో వ్యవసాయబావుల వద్దకు వెళ్లే రోడ్డు బురదమయంగా తయారైంది. చినుకుపడితే రోడ్డుపై నడవకలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వం మరమ్మతుకు ఈజీఎస్ కింద రూ.4.50 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ మొరం పోయకుండా మట్టిపోయడంతో వర్షం పడిన సమయంలో రోడ్డంతా బురదగా మారుతోంది. ఇకనైనా అధికారులు రోడ్డును పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్ ఆవరణలోని సీసీరోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్కూటీపై బస్టాండ్ ఆవరణలోకి రాగానే గుంతల కారణంగా వాహనం అదుపుతప్పడంతో కిందపడిపోయాడు. మరో ప్రయాణికురాలు గుంతల్లో నిలిచిన వర్షం నీటిలో పడిపోయింది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీంద్రనాధ్, డీఎం : సెల్ నం 99592 25924

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం



గన్నేరువరం: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు, జమ్మికుంటలో అడ్డుకుంటున్న పోలీసులు

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లి స్టేజీ వద్ద మంగళవారం బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, మహేశ్‌కుమార్‌గౌడ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరివేద మహిపాల్‌రెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము, బండి తిరుపతి, అటికం రామచంద్రం, నందికొండ సురేందర్‌రెడ్డి, పైడి మహేందర్, గాద వెంకన్న, కాంతాల రాజిరెడ్డి, బుర్ర మల్లేశం, శ్రీధర్‌రావు, గట్టు కిషన్ వంగల రాజిరెడ్డి, వడ్ల తేజ, దుర్శేటి అజయ్, చరణ్, సాయిరాం, మాజిద్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.


జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ జమ్మికుంట అధ్యక్షుడు కోలకాని రాజు ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ జనహిత పాదయాత్రలో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని ఓట్ల చోరీ ఎక్కడ జరిగిందో నిరూపించాలని, లేని పక్షంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్లపు రవి, బుచ్చు శివన్న, మోతె స్వామి, గణేష్, ఇటుకాల స్వరూప, రాకేశ్‌ఠాగూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీపర్తి అఖిల్, మహేశ్, సమ్మయ్య, ముకుందా సుధాకర్, అప్పాల రవీందర్, ఉడుగుల మహేందర్, గట్టు రకేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదరణ ఓర్వలేక ఆరోపణలు'


మాట్లాడుతున్న నాయకులు

గంగాధర: జనహిత పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులుగౌడ్, కూస రవీందర్, కరీంనగర్ జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి అన్నారు. గంగాధరలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ముంపు గ్రామాలకు నయాపైసా ఇవ్వ లేదని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.234 కోట్లు మంజూరు చేయించారని, నియోజకవర్గ ప్రజలతో మమేకమైనందుకే ముప్పైవేల మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యేనోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. సొంత నాయకులు, కార్యకర్తలపైనే కేసులు నమోదు చేయించిన ఘనత ఆయనదేనని, ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలన్నారు. స్థానికతపై మాట్లాడే అర్హత లేదని ముందుగా కేటీఆర్, వినోద్‌కుమార్, కవిత ఎక్కడి నుంచి పోటీ చేశారో తెలుసుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పురమల్ల మనోహర్, రమణారెడ్డి, బోయిని ఎల్లేశ్, వేముల భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, సత్తు కనుకయ్య, అజయ్‌రావు, వేముల అంజి, మ్యాక వినోద్, నగేష్, వీరేశం, చందు, మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని మానవహారం


తెలంగాణ చౌక్‌లో ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న ఏబీవీపీ నాయకులు

కరీంనగర్: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ విష్ణు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యార్థులకు రావల్సిన ఫీజులు రూ.8700 కోట్లను పెండింగ్‌లో పెట్టిందన్నారు. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలి పారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యనువ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి నందు, నగర సంయుక్త కార్యదర్శి వంశీ, ప్రశాంత్, రఫీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం



చొప్పదండి: కాట్నపల్లిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తదితరులు

హుజూరాబాద్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజిద్దామని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుందని, భవిష్యత్ తరాల కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్ఎఫ్‌డీ శాఖ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

చొప్పదండి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో సుమారు 300 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీకి మంజూరైన విగ్రహాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, అంజయ్య, రవీందర్, లలిత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాట్నపల్లిలో శ్రీవేంకటేశ్వర ఆలయ చైర్మన్ గన్ను రాజు ఉచితంగా మట్టి విగ్రహాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఏటా ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రాజును ఎమ్మెల్యే అభినందించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేయగా పట్టణ హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు అందించారు. జోన్ చైర్మన్ రవి, క్లబ్ చైర్మన్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఐదువందల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని, మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, ఈఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు



జమ్మికుంటలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది



హుజూరాబాద్‌లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రాధిక

పర్యావరణ సంరక్షణలో భాగస్వాములవ్వాలి



మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి

తిమ్మాపూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ ప్రారంభించారు. విగ్రహాలతోపాటు పూజా సామగ్రిని భక్తులకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు భక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. భక్తులు పర్యావరణ సంరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, నాయిని వెంకట రెడ్డి, వేల్పుల మల్లయ్య, గడ్డి రమేశ్, కరివేముల జనార్దన్‌రెడ్డి, పోతరాజు దేవేందర్, ఎడ్ల అంజి రెడ్డి, కొండ్రరాజు, గాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలి



జమ్మికుంట: పరీక్షలు చేస్తున్న వైద్యులు



వీణవంక మండలం బేతిగల్‌లో..

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మోత్కులగూడెం, దుర్గాకాలనీ, మండలంలోని నగురం, జగ్గయ్యపల్లి, కోరపల్లి గ్రామాల్లో వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 312 మందికి పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం మాట్లాడుతూ... పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, డెంగీ, మలేరియా బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఫర్హానుద్దీన్, కార్తీక్, సంధ్యారాణి, చందన, మహోన్నత పటేల్, హిమబిందు, ఝాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ సదానందం, అరుణ,, కుసుమ కుమారి, దేవందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, టీసీవసీ కౌన్సిలర్ మహిపాల్, ఏఎన్ఎంలు శ్యామల, రమ, సరళ, మంజుల, రజిత, రమాదేవి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ఆయూష్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నెల 25 నుంచి 30వరకు గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య శిబిరం కొనసాగుతుందని ఆయూష్ డీపీఎం ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాండీస్ బారిన పడకుండా ఆయుర్వేద, హోమియోపతి, యునానీ వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వైద్యులు సంధ్యారాణి, మౌనిక, రాధాకృష్ణ, మోహన్ ఉన్నారు.

జ్వర పీడితులకు పీహెచ్‌సీలో వైద్యం

శంకరపట్నం: జ్వరంతో బాధపడుతున్న 12 మందికి మంగళవారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు చేసి మందులు అందించామని వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. కేశవపట్నంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించామన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి
- మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచన



ఇల్లందకుంట: మాట్లాడుతున్న సీఐ లక్ష్మీనారాయణ

ఇల్లందకుంట: శాంతియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలని జమ్మికుంట సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఎస్సై క్రాంతికుమార్‌తో కలిసి గణేశ్ మండపాల నిర్వాహకులు, ఉత్సవకమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సీఐ దిశానిర్దేశం చేశారు. నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రిళ్లు ఉండేవారి సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, నిర్వాహకులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి పూర్తి సమాచారం గ్రూప్‌లో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల వద్ద మద్యంసేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

శంకరపట్నం: మండపాల బాధ్యత నిర్వాహకులదేనని హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్ అన్నారు. మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులు, ట్రాన్స్‌కో, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు. ఎస్సై శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: గణేశ్ మంటపాల వద్ద నిర్వాహకులు విద్యుత్, ఇతర జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎస్ఐ నరేశ్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఫైర్ అధికారి పవన్, ఎంపీడీవో వేణు గోపాల్‌రావు పాల్గొన్నారు.

జమ్మికుంట: వినాయక ఉత్సవాలు నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో వివిధ శాఖల అధికారులు, మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.

పరామర్శ



నివాళి అర్పిస్తున్న బండి సంజయ్, తదితరులు

గన్నేరువరం: మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు పుల్లెల పవన్‌కుమార్ సోదరుడు కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం రాత్రి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్, నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, ముత్యాల జగన్‌రెడ్డి, పుల్లెల రాము, పుల్లెల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



గంగాధర: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యవేక్షణలో మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ జనహిత పాదయాత్ర, మధురానగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షో విజయవంతం కావడం పట్ల మండలంలోని నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహం అందజేశారు. వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఎన్నికలు

చొప్పదండి: పట్టణంలోని శివకేశవ రైతు సంఘం అధ్యక్షుడిగా బొడిగె శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా పిట్టల భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా అమరగొండ బీరయ్య, కోశాధికారిగా అమరగొండ శ్రీనివాస్, సభ్యులుగా పెద్ది రవి, పెద్ది అశాలు, అమరగొండ సురేశ్, గనవేని కుమార్, పిట్టల నర్సయ్య, పొన్నం మల్లేశం నియామకమయ్యారు.

నియామకం

గన్నేరువరం: రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారిగా నియామకమైన మండలంలోని బామండ్ల రవీందర్‌కు మంగళవారం జిల్లా కమిటీ కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు శంకర్, వసంత, సంగీత, మహేందర్, పర్శరాములు, బాబు, అనిత అభినందనలు తెలిపారు. విద్యార్థి సంఘం కార్యకర్తగా, యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడి పదవులు చేపట్టారని, భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

రైతులు ఆందోళన చెందొద్దు

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల రైతులకు ఐదు నెలల్లో 1447 టన్నుల యూరియా సరఫరా చేశామని మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ మంగళవారం తెలిపారు. దాదాపు 4500 మంది రైతులకు యూరియా అందజేశామన్నారు. గతేడాది 1533 టన్నుల యూరియా రైతులకు అందించామని, సెప్టెంబర్ 30 వరకు మరో 80 టన్నుల యూరియా వస్తే ఈ సీజన్‌కు అందించాల్సిన యూరియా టార్గెట్ పూర్తవుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

మరమ్మతు చేసినా నడవలేని దుస్థితి



చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్‌లో వ్యవసాయబావుల వద్దకు వెళ్లే రోడ్డు బురదమయంగా తయారైంది. చినుకుపడితే రోడ్డుపై నడవలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వం మరమ్మతుకు ఈజీఎస్ కింద రూ.4.50 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ మొరం పోయకుండా మట్టిపోయడంతో వర్షం పడిన సమయంలో రోడ్డంతా బురదగా మారుతోంది. ఇకనైనా అధికారులు రోడ్డును పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్ ఆవరణలోని సీసీరోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్కూటీపై బస్టాండ్ ఆవరణలోకి రాగానే గుంతల కారణంగా వాహనం అదుపుతప్పడంతో కిందపడిపోయాడు. మరో ప్రయాణికురాలు గుంతల్లో నిలిచిన వర్షం నీటిలో పడిపోయింది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీంద్రనాథ్, డీఎం : సెల్ నం 99592 25924

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం





గన్నేరువరం: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు, జమ్మికుంటలో అడ్డుకుంటున్న పోలీసులు

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లి స్టేజీ వద్ద మంగళవారం బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, మహేశ్‌కుమార్‌గౌడ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరివేద మహిపాల్‌రెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము, బండి తిరుపతి, అటికం రామచంద్రం, నందికొండ సురేందర్‌రెడ్డి, పైడి మహేందర్, గాద వెంకన్న, కాంతాల రాజిరెడ్డి, బుర్ర మల్లేశం, శ్రీధర్‌రావు, గట్టు కిషన్ వంగల రాజిరెడ్డి, వడ్ల తేజ, దుర్కేటి అజయ్, చరణ్, సాయిరాం, మాజిద్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ జమ్మికుంట అధ్యక్షుడు కోలకాని రాజు ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ జనహిత పాదయాత్రలో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని ఓట్ల చోరీ ఎక్కడ జరిగిందో నిరూపించాలని, లేని పక్షంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్లపు రవి, బుచ్చు శివన్న, మోతె స్వామి, గణేష్, ఇటుకాల స్వరూప, రాకేశ్‌ఠాగూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీపర్తి అఖిల్, మహేశ్, సమ్మయ్య, ముకుందా సుధాకర్, అప్పాల రవీందర్, ఉడుగుల మహేందర్, గట్టు రకేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదరణ ఓర్వలేక ఆరోపణలు'



మాట్లాడుతున్న నాయకులు

గంగాధర: జనహిత పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులుగౌడ్, కూస రవీందర్, కరీంనగర్ జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి అన్నారు. గంగాధరలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ముంపు గ్రామాలకు నయాపైసా ఇవ్వ లేదని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.234 కోట్లు మంజూరు చేయించారని, నియోజకవర్గ ప్రజలతో మమేకమైనందుకే ముప్పైవేల మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యేనోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. సొంత నాయకులు, కార్యకర్తలపైనే కేసులు నమోదు చేయించిన ఘనత ఆయనదేనని, ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలన్నారు. స్థానికతపై మాట్లాడే అర్హత లేదని ముందుగా కేటీఆర్, వినోద్‌కుమార్, కవిత ఎక్కడి నుంచి పోటీ చేశారో తెలుసుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పురమల్ల మనోహర్, రమణారెడ్డి, బోయిని ఎల్లేశ్, వేముల భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, సత్తు కనుకయ్య, అజయ్‌రావు, వేముల అంజి, మ్యాక వినోద్, నగేష్, వీరేశం, చందు, మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని మానవహారం



తెలంగాణ చౌక్‌లో ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న ఏబీవీపీ నాయకులు

కరీంనగర్: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ విష్ణు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యార్థులకు రావల్సిన ఫీజులు రూ.8700 కోట్లను పెండింగ్‌లో పెట్టిందన్నారు. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యనువ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి నందు, నగర సంయుక్త కార్యదర్శి వంశీ, ప్రశాంత్, రఫీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి



సన్మానిస్తున్న స్థానిక నాయకులు

గంగాధర: మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకం అమర్‌బాబు, కార్యదర్శి పూదరి తిరుపతి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలో అత్యధికంగా ఉన్న మున్నూరుకాపులు రాజకీయ, సామాజికంగా ఎదగటానికి కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. మండలానికి వచ్చిన రాష్ట్ర నాయకులను స్థానిక మున్నూరు కాపులు సన్మానించారు. కార్యక్రమంలో మడ్లపల్లి శ్రీనివాస్, మడ్లపల్లి గంగాధర్, అమిరిశెట్టి భూంరెడ్డి, ఆకుల అంజయ్య, దేశెట్టి శ్రీనివాస్, మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళి



నివాళి అర్పిస్తున్న రమేశ్, నాయకులు

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు నివాళి అర్పించారు. పీడిత పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి, సురవరం మృతి వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో హరీశ్, మహేశ్, మహిపాల్, క్రాంతి కళ్యాణ్, మహబూబ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కల్వల ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం



డీటీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వీణవంక: శంకరపట్నం మండలం కల్వల గ్రామంలోని కల్వల ప్రాజెక్టు పునఃనిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండలంలోని బీజేపీ నాయకులు వీణవంకలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ నిజామొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద వీణవంక మండల రైతులకు చెందిన వందల ఎకరాలు సాగు అవుతున్నాయని, కల్వలపై చిన్నచూపు తగదని, గండి పడటంతో వచ్చిన నీరు వచ్చినట్టు దిగువకు వెళ్లిపోతోందని, దీంతో సాగు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. ప్రాజెక్టు పునఃనిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేశ్‌గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహారాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, ముత్యాల రవీందర్, లింగారెడ్డి, మారముల కొంరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దాట్ల వీరస్వామి, దాసారపు రాజు, ఎల్లాగౌడ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నానో యూరియా వినియోగంపై అవగాహన



రైతులతో మాట్లాడుతున్న ఏవో వంశీకృష్ణ

చొప్పదండి: నానో యూరియా వినియోగంపై ఏవో వంశీకృష్ణ మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియాను న్యాప్‌సాక్ స్ప్రేయర్‌తో 15 లీటర్ ట్యాంక్‌కు 50 నుంచి 75 మిల్లీలీటర్లు కలిపి పిచికారీ చేయాలని, ఎకరాకు సరిపోతుందని సూచించారు. పవర్ స్ప్రేయర్‌కి 20 నుండి 25 లీటర్ల ట్యాంకుకు 75 నుంచి 100 ఎంఎల్ నానో యూరియా పిచికారీ చేస్తే ఎకరాకు సరిపోతుందన్నారు. డ్రోన్ ద్వారా స్ప్రే చేస్తే పది లీటర్ల స్ప్రే ట్యాంక్‌కు 25 నుంచి 50 మిల్లీ లీటర్లు ఎకరాకు సరిపోతుందని తెలిపారు.

రూ.56,116 విరాళం

శంకరపట్నం: మండలంలోని గుడాటిపల్లె గ్రామం ఆంజనేయస్వామి ఆలయంలో జాలీ నిర్మాణం కోసం విద్యాసాగర్‌రెడ్డి, కందుల రాజన్న రూ.56,116 విరాళం అందించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన ఇద్దరిని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.